క్రీడలతో మానసికోల్లాసం

● చిట్యాల ఎంపీడీఓ జయశ్రీ


చిట్యాల: క్రీడాకారులను అభినందిస్తున్న అధికారులు

చిట్యాల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని క్రీడల మండల కన్వీనర్, ఎంపీడీఓ జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు గురువారం ముగిశాయి. ముగింపు సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ చిన్న య్య, డీవైఎస్ఓ చిర్రా రాజు, క్రీడల మండల కన్వీ నర్, ఎంపీడీఓ జయశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ఆడుకోవడం అభినందనీ మన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, ఎంఈఓ కొడెపాక రఘుపతి, ఎంపీఓ రామకృష్ణ, క్రీడల సమన్వయ కర్త, చిట్యాల హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి, నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, గడ్డం కొ మురయ్య, బుర్ర లక్ష్మణ్, రాజ్‌మహ్మద్, కట్కూరి నరేందర్, గుమ్మడి సత్యం, పూర్ణ చందర్, కుమార్, శ్రీనివాస్, రాయకోంరు, వెల్పుల రాజ్‌కుమార్, ఫి జికల్ డైరెక్టర్లు నూకల లింగయ్య, బండి ప్రసాద్, స్వరూప రాణి, శ్రీనివాస్, ఉమా, వెన్నెల, శారద, శ్రీనివాస్ రెడ్డి, జీపీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వస్తోందని తహసీల్దార్ సునీత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న సీఎం కప్పు మండల స్థాయి క్రీడలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీత మాట్లాడుతూ.. క్రీడల్లో ఓటమి గెలుపు సహజమని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హుస్సేన్, ఎంఈఓ కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయపాల్ రెడ్డి, రాజయ్య, సందీప్, సంతోష్, మహేంద ర్, శ్రావణి, అజయ్, కార్తీక్, సుదర్శన్ పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. కబడ్డీ బాలుర విభాగంలో కాటారం జట్టు, వాలీబాల్, ఖోఖో విభాగంలో గిరిజన గురుకుల పాఠశాల, బాలికల విభాగంలో కబడ్డీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో మేడిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల జట్లు మొదటి స్థానంలో గెలుపొందాయి. విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడా పోటీలు క్రీడాకారుల్లో నైపుణ్యం పెంపొందించుకోవడానికి, ప్రతిభను చాటడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎస్సై మ్యాక అభినవ్, ఎంపీడీఓ అద్దూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లాలు, పీడీలు, పీఈటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్, శ్రీధర్, వీరన్న, రమేశ్, రాజేశ్వరీ, శ్రీవిద్య, గౌతమి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన బాలుర, బాలికల వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలలో గెలుపొందిన టీం సభ్యులకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ప్యాక్స్‌చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రకాశ్‌బాబు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు కల్పన, గాయత్రి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.


మొగుళ్లపల్లి: సర్టిఫికెట్లు అందజేస్తున్న తహసీల్దార్ సునీత


కాటారం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు


కాళేశ్వరంలో..

క్లుప్తంగా

బాధితులను ఆదుకోవాలి

టేకుమట్ల: మండలంలోని వెలిశాల, రామకిష్టాపూర్(వి)లో ఇటీవల విద్యుదాఘాతంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రామకిష్టాపూర్‌లో ఎడ్ల పోశాలు, వెలిశాలలో పోతుగంటి లక్ష్మిల గృహాలు విద్యుదాఘాతంతో పూర్తిగా దగ్ధమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షల్లో నష్టపోయి నిరాశ్రయులైన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సాయంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.

పత్తి కొనుగోలులో దోపిడీని అరికట్టాలి

చిట్యాల: మండలంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేశ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పత్తి రైతులు ఎంతో కష్టపడి పంటను పండిస్తే కనీసం వారికి మద్దతు ధర కల్పించుటంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. గ్రామాలలో దళారులు రైతులకు మాయమాటలు చెప్పి అతి తక్కువ ధరకు పత్తిని తీసుకుని వచ్చి సీసీఐ కేంద్రాలలో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేసి దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

గుడుంబా పట్టివేత

రేగొండ: మండలంలోని లింగాల క్రాస్ వద్ద ఓ మహిళ నుండి 9 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. చిట్యాల మండల పాశిగడ్డ తండాకు చెందిన లౌడ్య కవిత గుడుంబా విక్రయించడానికి తీసుకువస్తుండగా లింగాల క్రాస్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



కాళేశ్వరం: మహదేవపూర్ గ్రామానికి చెందిన 108 అంబులెన్స్ డ్రైవర్ గొండ ప్రవీణ్ ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నాడు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను గుర్తించి గురువారం అందజేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఫోన్‌ను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్‌ను ఎస్సై అభినందించారు.

జర్నలిస్టులపై దాడి సరికాదు



భూపాలపల్లి రూరల్: జర్నలిస్టులపై దాడులు చేయడం సరికాదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్‌లో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సినీ నటుడు మోహన్‌బాబు తన నివాసం వద్ద జర్నలిస్టుల పైన దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులపై ఎవరు దాడి చేసిన కఠిన చర్యలు తీసుకొనేలా కొత్త చట్టం తీసుకురావాలని

ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ఏటూరునాగారం: మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయ్ డీఎం రామపతి మండలంలోని శివాపురంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను చేపట్టారు. ఈ సర్వేను సిబ్బంది ఏ విధంగా చేస్తున్నారని పరిశీలించారు. గ్రామంలో ఉన్న ఇళ్లు, కుటుంబాల వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు

ములుగు: ఎమ్మెల్సీ కల్వకుట్ల కవితను నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. జాగృతి బలోపేతంలో తమ వంతు కృషి చేస్తామని ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నమాస శ్రీకాంత్ గౌడ్, గుండారపు రాజు, బాదావత్ రాజ్ కుమార్, రాజేందర్, యాదగిరి నర్సింహారెడ్డి, అఫ్జల్ పాషా, గణేష్ గౌడ్, నవీన్ యాదవ్, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి


పోస్టుకార్డులు పోస్ట్ చేస్తున్న నాయకులు

కాటారం: ఫ్రీజింగ్‌లో ఉన్న రెండవ విడత దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు పోస్టు చేశారు. స్థానిక తపాలాశాఖ కార్యాలయం ద్వారా దళితబంధు సాధన సమితి సభ్యులు మొదటి ఉత్తరం ముఖ్యమంత్రికి, రెండో ఉత్తరం కలెక్టర్‌కు పంపించారు. ఈ సందర్భంగా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు నముండ్ల సంపత్‌మహారాజ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అభయహస్తం అమలు ప్రక్రియను మొదలు పెట్టాలని, నిధులు పెంచి బీసి బంధును కొనసాగించాలని పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతకాని సద్వలి, నార రమేశ్, శంకర్, మంద ప్రవీణ్, జాడి శేఖర్, మంథెన సమ్మయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: మండలంలోని చికెన్‌పల్లిలో గురువారం అత్యంత వైభవంగా భూలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గ ండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ నేతలతో క లిసి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతో షాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపనకు తన వంతుగా సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


మొగుళ్లపల్లి: నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు


చిట్యాల: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: మోడల్ స్కూళ్లలోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం కోర్కిశాల గ్రామంలోని మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేశ్, ఉపాధ్యాయులు రఘుపతి, రాంకోటేశ్వర్, ప్రణిత, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

చిట్యాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేకల రమేశ్, ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మీ, వెంకటేశ్వర్లు, సమీరా, వాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం

● సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు


తాళం వేసి ఉన్న ఎమ్మార్సీ కార్యాలయం

రేగొండ: సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం వేసి ఉంది. తమ డిమాండ్లను సాధించుకోవడానికి ఉద్యోగులు మూడు రోజుల నుంచి జిల్లా కేంద్రంలో సమ్మె చేపట్టారు. దీంతో రేగొండ ఎమ్మార్సీ కార్యాలయంలో పని చేస్తున్న సీఆర్‌పీలు, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఐఈఆర్‌పీ, మెసెంజర్‌లు భూపాలపల్లికి వెళ్లారు. ఇది వరకే ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం ఎమ్మార్సీ కార్యాలయానికి వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా మండలంలోని కేజీబీవీలోని ఉపాధ్యాయులు కూడా సమ్మెకు వెళ్లడంతో కేజీబీవీలో విద్యా భోదన ముందుకు సాగడం లేదు. కేవలం మెస్ వర్కర్లు మాత్రమే ఉన్నారు.

సమీక్ష సమావేశం


మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. రాబోవు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన డ్రాఫ్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రములపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై ఏదైన అభ్యంతరాలు, సవరణలు ఉంటే శుక్రవారం (నేడు) లిఖితపూర్వకంగా అభ్యంతరాలు సమర్పించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీఅక్బర్ ఖాన్, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ అలీమ్ పాల్గొన్నారు.

రాజన్నకు ఘన నివాళి

ములుగు రూరల్: పేదల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన కామ్రేడ్ సోమ రాజన్న వర్ధంతిని ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండలంలోని మల్లంపల్లిలో రాజన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదరి గుండబోయిన చంద్రయ్య మాట్లాడుతూ.. భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి రాజన్న అని అన్నారు. గ్రామాలలో కూలీలు, జీతాల రేట్లు కోసం సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. రాజన్న ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, చంద్రమౌళి, కొమురక్క, ఐలయ్య, వెంకన్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని పోచాపూర్‌లో సంఘ కాపరి ఈసం అబ్రహాం ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప సర్పంచ్ యాప మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మంకిడి ప్రశాంత్, కారోబార్ కురుసం రమేష్‌లు హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద వితంతువులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులైన తైదల జ్యోతిప్రవీణ్‌కుమార్, జోసెఫ్, నొవాహు రాబిర్ట్ రమేశ్, కరుణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. డీఈఓగా అన్వేష్, ప్రధానోపాధ్యాయులుగా మనోజ్, పీఈడీగా హరీశ్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పాఠశాలలోని పూర్వ విద్యార్థులు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో వారిని సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గిరిధర్ కృష్ణ, రాజేందర్, కుమారస్వామి, శ్రీధర్, కోటిలింగం, మహేందర్, శిరీష, కల్పనాకుమారి, శ్రీనివాస్, ప్రతాప్‌తో పాటు తదితరలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

గోవిందరావుపేట: మండలంలోని మొద్దులగూడెంలో నాబార్డు సౌజన్యంతో ఏపీజీవీబీ పస్రా ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాజాత బృందం సభ్యులు బ్యాంకుల ద్వారా అందించే సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు, బంగారం పై రుణాలు, డిపాజిట్‌లపై వడ్డి వివరాలు, సైబర్ నేరాలపై అప్రమత్త, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. బ్యాంకులో రుణాలు పొందిన వారు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన అర్హత ఉన్న ఖాతాదారులు చేరాలని అన్నారు. జనవరి 2025లో ఏపీజీవీబీ బ్యాంకులు తెలంగాణ గ్రామీణ బ్యాంకుల్లో విలీనం అవుతున్నాయని సాంకేతిక పరంగా సేవలకు అంతరాయం కలుగుతుందని ఖాతాదారులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు పాల్గొన్నారు.

అడవులను రక్షించుకోవాలి


బొమ్మనపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

వాజేడు: అడవులను రక్షించుకోవడం అందరి బాధ్యత అని ఎఫ్ఎస్ఓ మల్ల నాగమణి అన్నారు. గురువారం బొమ్మనపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్ల నాగమణి మాట్లాడుతూ.. అడవికి నిప్పు పెట్టడం మానవ మనుగడకు ముప్పని అడవిలో నిప్పు పెడితే మంటలు వ్యాపించి నష్టం వాటిల్లుతుందన్నారు. దీంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ అందక పోగా సకాలంలో వర్షాలు పడక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. అడవులను రక్షించు కోవడం ద్వారా పండ్లు, ఫలాలను పొందే అవకాశం ఉందన్నారు. ఎవరైనా అడవిలో నిప్పు పెడితే అటవీ శాఖ సిబ్బందికి వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

మానసిక సమస్యలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న మనోజ్‌కుమార్

మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల్లో మానసిక సమస్యలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని నివారించడానికి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ విజయదేవి అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి మానస్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రముఖ సైకాలజిస్ట్ మనోజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిలిండర్లు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్


అరెస్టు చూపుతున్న ఎస్సై తదితరులు

కాళేశ్వరం: సిలిండర్లు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మహదేవపూర్ గ్రామం పోచమ్మ వాడలో అడప లక్ష్మీనారాయణ ఇంట్లో ఈనెల 10న సిలిండర్లు దొంగతానానికి గురైనట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో దర్యాప్తు చేయగా అదే గ్రామాని చెందిన చీలం పవన్ కుమార్ అనే వ్యక్తి నిందితునిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. అతడి వద్ద మొత్తం ఆరు గ్యాస్ సిలిండర్లను రికవరీ చేశామని పేర్కొన్నారు.

బాలల పరిరక్షణ అందరి బాధ్యత

● ఎంపీఓ రహీం


మాట్లాడుతున్న రహీం

ములుగు రూరల్: బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని మండల పంచాయతీ అధికారి ఎండీ రహీం అన్నారు. గురువారం మండలంలోని మల్లంపల్లిలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు బాలల సంక్షేమం, రక్షణ కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, కార్యదర్శి రాజు, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ విక్రమ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వెంకటాపురం(కె): మండల పరిధిలోలని ఎదిర సబ్ సెంటర్‌లో ఎదర వైద్య సిబ్బంది గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో సికిల్ సెల్ స్క్రీనింగ్, టెస్టులు చేయటంతో పాటు ఆబా ఐడి కార్డు ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పవన్, ఆశీశ్, జ్యోతి, సత్యనారాయణ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.